# Basava Jayanthi Celebrated in Dravidian University

18.04.2018

ద్రావిడ విశ్వవిద్యాలయంలో బసవ జయంతిని పురస్కరించుకుని బుధవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. సిద్ధమంగళ సేవా కేంద్రం, బెంగళూరు మరియు ద్రావిడ విశ్వవిద్యాలయం వర్శిటీ కన్నడ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఎమెనో భవనంలో బసవ జయంతి సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ గారు అధ్యక్షత వహించారు. అదేవిధంగా ముఖ్య అతిథిగా వర్శిటీ కులసచివులు ఆచార్య బి.తిరుపతిరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బసవన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా సిద్ధమంగళ సేవా కేంద్రం అధ్యక్షులు ఆచార్య జయశ్రీ ఎమ్. ఒడెయార్ గారు మాట్లాడుతూ.... బసవన్న లాంటి సంఘసంస్కర్తలు సమాజానికి చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనిదన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డా.చంద్రశేఖర్‌మూర్తి గారు మాట్లాడుతూ... బసవన్న వచనంలో సమాజపరమైన అంశాల గురించి విస్తృతంగా వివరించారన్నారు. 12వ శతాబ్దంలో బసవన్న చెప్పిన మాటలు ఇప్పటికీ ఎప్పటికీ మన సమాజానికి వర్తిస్తుందన్నారు. బసవన్నలో ఉన్నటువంటి సమసమాజ నిర్మాణతత్త్వం, పేదరిక నివారణ, స్త్రీ పట్ల గౌరవం వంటివి ఆయన్ను గొప్ప స్థానంలో నిలిపిందన్నారు. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు శ్రీ మతి హేమ గారు మాట్లాడుతూ... వచన సాహిత్యంలో ఉన్నటువంటి వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన విషయాలను సవివరంగా వివరించారు. మరో ముఖ్య అతిథిగా పాల్గొన్న షీలా దేవి ఎస్. మళిమఠ గారు వచన మరియు ప్రజాస్వామ్యం అంశంపై ఉపన్యాసం ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా వర్శిటీ తులనాత్మక ద్రావిడ సాహిత్యం మరియు అనువాద అధ్యయనం పీఠాధిపతి ఆచార్య కె.శారద, కన్నడ శాఖ విభాగాధిపతి డా.జయలలిత, వర్శిటీ అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

